
# 2025

## మాలతీచందూర్



**మనిషికో కారు—పడవల్లా వున్న**

పెద్ద పెద్ద కార్లు ఆ వీధిలో ఆగి వున్నాయి. ఒక్కొక్క కారులోంచి ఆడా మొగా అంతా దిగారు. అందులో ఆడవాళ్ళెవరో మొగవాళ్ళెవరో గుర్తుపట్టటానికి వీలు లేకుండా వుంది. ఒక్కామె మాత్రం అమెకి షష్ఠిపూర్తి అరవై ఏళ్ళుంటాయి. చీరకట్టుకుని స్లీవ్‌లెస్ బ్లౌజ్ వేసుకునుంది. బాబ్ చేసుకున్న జుట్టు నుదిటి మీద తళుక్కుమంటున్న నీలం రంగుబొట్టు, చేతిలో హేండ్ బాగ్. మిగతా ఐదుగురిలో ముగ్గురు మొగవాళ్ళు, యిద్దరు ఆడవాళ్లు.

అంతా నీలం జీన్స్-ఆ జీన్స్ టైట్‌గా పట్టుకు వున్నాయి. చేతులు లేని శాండో బనియన్లు, ఆ బనియనులు ఆడపిల్లల వంటీ మొగవాళ్ళ వంటికీ గుత్తంగా పట్టుకుని వుంటం చేత వెనకనుంచి ఆడా మొగా తేడా తెలియక పోయినా, ముందునుంచి స్త్రీలని విషయం వారి వక్షోజాల వుబుకు కనిపించడనట్టు స్పష్టం చేస్తున్నది. ఇంత మంది మనిషికో కారుతో పెద్ద పెద్ద కార్లు వేసుకు రావటం ఆ వూళ్ళో ఎవరూ వింతగా చూడలేదు; విడ్డూరమూ అనుకోలేదు. ఎందుకంటే యిల్లాంటి కార్లు ప్రతి యింటి ముందూ వున్నాయి. ఇవి పెట్రోల్ అక్కర్లేకుండా ఎలక్ట్రిసిటీతో నడిచే కార్లు పగలంతా బాట్రీలు ఎండలో పెడితే రాత్రి తట అవే సోలార్ ఎనర్జీతో శక్తినిపుంజుకొని నలభై ఎనిమిది గంటలు నడుస్తాయి ఏ లేకుండా. ప్రతి యింటి గుమ్మం ముందు కప్పుమీదా పూలకొట్టైలకు బదులు సోలార్ బాటరీ సెల్సే కనిపిస్తున్నాయి.

యాభై ఏళ్ళ క్రితం ఈ వూరు మాదిరి పల్లెగా పరిగణింప బడినా-ఈనాడు అది బస్తీ అయింది. ఊరునిండా కంటే కార్ల సంఖ్య ఎక్కువ వుంది. రోడ్ల

యిరువైపులా పూర్వకాలంతో చెత్తవుండేవి. ఇప్పుడు చెడిపోయిన కార్లు, ఫ్రిజిరేటర్లు, టెలివిజన్లు, వాషింగ్‌మిషన్లూ, టెలిప్రింటర్ డొక్కులు ఎక్కడికక్కడ ఖాళీ డబ్బాల్లాగా దొర్లుతున్నాయి. వెంకోగారి కార్పొరేషన్ వారు పట్టుకుపోతూ వుంటారు. ఈ కుప్పల మధ్య నుంచి అతి నేర్పుగా డ్రయివ్ చేసుకుంటూ అందమైన తన కార్లని ఆ యింటిముందు నిలబెట్టాడు.

కార్లోంచి చీర కట్టుకున్న ఆవిడపేరు 'ఈగా' దిగింది. గత శతాబ్దంలో ఈడ్పుగంటి గాయత్రి అన్న పేరు గలిగిన ఆ 'ఈగా' గారి కొడుకు 'జె' పెళ్ళిచూపులకి వచ్చాడు ఈ వూరు. ఈ 21వ శతాబ్దిలో పేర్లు కుదించి ఒక్క అక్షరంలో క్లుప్తంగా పేర్లు పెట్టుకోటం రివాజు అయింది. ఒక్క అక్షరంఅయితే కంప్యూటర్ ప్రోగ్రామ్ తేలిగ్గా సెట్ అవుతుంది. అనగానే టక్కున వచ్చేస్తుంది.

'జె' ఆ వూరులో సూరయ్యగారి మనుమరాలు 'యన్'ని ప్రేమించాడు. పెళ్ళి చేసుకునే ముందు సూరయ్యగారూ ఆయన అక్కగారు వెంకాయమ్మగారూ యిద్దరినీ మొగపెళ్ళివారు తాలూకు వారు వచ్చి చూసి వెళ్ళాలని కోరిక. సూరయ్యగారికి తొంభై అయిదేళ్ళు. భార్య పోయి చాలా రోజులయింది. ఆయన అక్కగారు వెంకాయమ్మ పూర్వ సువాసిని-ఆమె సెంచరీ చేసి ఆరేళ్ళు అయింది. మాట ఆరేళ్ళు వచ్చినా కాస్త నడుం వంగినా చూపు సక్రమంగా వుంది. ఒకసారి చత్వారం వచ్చి పోయింది. అంచేత దగ్గిర వస్తువులూ, దూరం వస్తువులూ కూడా స్పష్టంగా కనిపిస్తూంటాయి వెంకాయమ్మగారికి. ఆవిడకు బాల్యంలోనే భర్త పోయాడు. చిన్నప్పటి నుంచీ తమ్ముడయిన సూరయ్యగారి దగ్గిరే వుంది. ఆవిడకు పెళ్ళికూతురు 'యన్' అంటే ప్రాణం. ఆ పిల్లని చేసుకోబోయే పెళ్ళికొడుకూ, అత్తమామలూ ఆడబడుచూ, మరిదీ ఎలావుంటారో చూడాలని కోరిక. వాళ్ళని వెంటబెట్టుకొచ్చింది పెళ్ళికూతురు 'యన్'.

వస్తూనే ఈ పెళ్ళివారు సింహగుమ్మంలో నిల్చుండి పోయారు. అందరి దృష్టి ఆయింటి ముందున్న పూలమొక్కలూ సింహగుమ్మంలో కాంపౌండులోపలవున్న పెద్ద మామిడిచెట్టు మీద నిల్చిపోయింది. ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేదు ఆ వచ్చినవాళ్ళు.

"మమ్ ఇదేమిటి?" కీచుగొంతుతో అడిగాడు 'జె'. 'జె'కి గాని ఆయింట్లో వాళ్ళకి గాని తెలుగు రాదు. 'జె' తల్లితండ్రులకి తెలుగు వచ్చుగాని నగరాల్లో వుంటం చేత తెలుగు పూర్తిగా మర్చిపోయారు. ఇంట్లో వాడుక భాష ఇంగ్లీషు అవటంచేత తెలుగు అవసరం ఎవరికీలేదు.

"ఇది 'ట్రీ'" అంది ఈగా.

"ట్రీ-అంటే? ఇలా వుంటుందా?" అడిగాడు 'జె', ఆతని చెల్లెలూ ఆత్రంగా? వాళ్ళెప్పుడూ చెట్లు చూసి ఎరుగరు. వాళ్ళు పుట్టాక - పచ్చని చెట్టు చూడటం - యిదే మొదటిసారి. 'ట్రీ' గురించి చదివారు. సినిమాల్లో, పెయింటింగ్స్‌లో చూశారు. లీవ్స్ ఫ్రూట్స్, స్టెమ్స్, రూట్స్ వీటితో చెట్లు వుంటాయని చదివి తెలుసుకున్నారుగాని. కళ్ళారా చూడటం యిదే మెదటిసారి. పాతికేళ్ళలోపున్న వీరు 'ట్రీ' అనే ఒకఅద్భుతం ఉన్నదని ఆనాడే తెలుసుకున్నారు.

"మమ్-ఈ 'ట్రీ'ని తీసుకెళ్లి పోదాం. 'యన్'కి వాళ్ళ గ్రాండ్ పా, డొవరీ యిస్తామంటున్నారుగా! ఈ 'ట్రీ'ని డొవరీగా అడుగు," అంటూ అశ్వద్ధ ప్రదక్షిణ చేసినట్లు చెట్టు చుట్టూ తిరుగుతున్న కొడుకుని చూసేప్పటికి, మాతృప్రేమ పొంగి పొరలింది 'ఈగా'కి.

"'జె' ఈ చెట్టు మన రూమ్‌లో పెరగదురా' అంది ఆవిడ విచారంగా. వాళ్ళు పట్నంలో ఆరడుగుల పొడవూ వెడల్పుగల గదుల్లో వుంటున్నారు. నలుగురికీ నాలుగు గదులు. వాళ్ళకి రాజకీయపు పుల్స్ వున్నాయి కాబట్టి ఆ మాత్రపు ఫ్లాట్ దొరికింది.

'జె' నిరాశగా తల్లివంక చూసి, చెట్టు చుట్టూ అలంగం తిరుగుతూనే వున్నాడు- ఆ పచ్చని ఆకుల్నీ నీడనీ వదలలేనట్లు.

ఈలోగా ఇంటి వనక వైపు నుంచి 'అంబా' అన్న కేక, ఆ కేక విని భయంగా తల్లివెనక నక్కాడు పెళ్ళికొడుకు. "వాట్-వాట్" అని అడిగి!

"అది మా యింటి మాలక్ష్మి నాయనా. దానివల్లే మా జీవనాధారం..." అంది బోడి తలమీద వున్న చెంగు సవరించుకుంటూ; పెళ్ళికూతురి అమ్మమ్మ మేనత్త - అంటే సూరయ్యగారి అక్కగారు వెంకాయమ

ఆవిడను చూడటంతోటే "నమస్కా బామ్మగారూ-" అంది 'ఈగా'గారు-తె గుని యింగ్లీషు వాళ్ళలా మాట్లాడుతూ.

బామ్మగారి మాటలు పెళ్ళి కొడుకి అర్థంకాలేదు సరిగదా, ఆవిడవంక నో తెరుచుకుని, మరోగ్రహం నుంచి వచ్చి మనిషిని చూసినట్లు వింతగా చూస్తున్నా

"మమ్" అని తల్లిని శరణుజొచ్చా ఎవరీ వింత జంతువు అన్నట్లు ప్రశ్నా కంగా మొహంపెట్టి.

"నీవుడ్ టికి, గానీరా" అంది ఆ అపేక్షగా కొడుకువైపు చూస్తూ. నాలుగు మెలికలు తిరిగాడు-బామ్మ బారిగాలవంటి తీక్షణమైన చూపులకి తట్టు లేక'

"నాయనా-నువ్వెప్పుడూ ఆవుని లేదా? ఆవు....కౌ" అంది ఆవిడ పిల్లవాడికి బోధపరచే విధంగా.

"'కౌ' అంటే!"

"మిల్క్-మిల్క్" అంది ఆవిడ ఇ వెనకవైపుకి దారితీస్తూ. ఇంచు మి బామ్మగారి వయసు లోనే వున్న ఒక ము పాలేరు-చెంబు రెండు మోకాళ్ళ మ వుంచుకుని పాలు పిండుతున్నాడు. ధారలు చెంబులో పడుతూ తుమ్మె ఝుంకారం చేస్తున్నాయి

"వాట్-వాట్, మమ్, వాట్" అం పాలవాడి పక్కకెళ్ళి కూచోబోతున్న చూసి ఆవు ఒక్క విదిలింపు విదిల్చి కాలుతో తన్నబోతున్న సమయంలో గారు రెక్క పట్టుకుని యివతలికి లాగా కాబోయే పెళ్ళికొడుకుని!

ఆవిడ పట్టుకున్న జబ్బని చేత్తో కుంటూ భయభయంగా చూస్తున్న కొడుకుని చూసి "ఏంపిల్లల్రా వుఫ్‌న గా ఎగిరిపోతూ-" అంటూ నవ్వి పాల అందుకుంది పాలేరు చేతుల్లోంచి యమ్మ.

'జె' కాలి బొటకొన వేళ్ళమీద నుం పాల చెంబులోకి కుతూహలంగా చూ "మమ్మీ-మిల్క్-మిల్క్" అంటూ ఆ ర్యంగా అరిచాడు. "మమ్మీ, మిల్ బాటిల్స్‌లో వుంటుంది గదా- యీ 'కౌ' ఎల్లా వచ్చింది? చాలా ఆశ్చర్యంగా వు మమ్మీ. ఈ 'కౌ'ని మనం పట్టుకెళ




మా ఫ్రెండ్సు చెప్పినా నమ్మరు. కల్కొ కార్పన్స్‌లో తప్ప, ఎనక్కడా వుండదం టారు-" గారాలుపోతున్నాడు పెళ్ళికొడుకు.

అందరూ హాల్లో కూచున్నారు. పెళ్ళి వారికి ఆ యిల్లు, ఆ యింట్లో సామాను యింటిచుట్టూ చెట్లు, దూరంగా ఎత్తుగా కనిపిస్తున్న గడ్డివాము-ఇదంతా కొత్తగా వింతగా, అత్యాశ్చర్య కరమైనవిషయాలుగా కనిపిస్తూ వున్నాయి. సూరయ్యగారింట్లో వున్న కర్రవుకుర్చీలు, ముఖ్యంగా ఆయన కూర్చునివున్న నర్సారావుపేట వాలుకుర్చీ వంక, పెళ్ళికొడుకు తండ్రి మూర్ఛపోయినట్లు, పరిసరాలు మర్చిపోయి చూస్తూ కూచున్నాడు. అసలు, కర్రతో సామాను' కుర్చీలు వగైరా చేస్తారన్న విషయం పెళ్ళి, కొడుకూ అతని చెల్లెలూ వాళ్ళకి తెలియనే తెలియదు. వాళ్ళు ప్లాస్టిక్ ఫర్నిచర్ తప్ప కర్ర సామాను చూసి ఎరుగరు.

"డాడీ, ఈ చైర్ కూల్‌గావుంది కదూ" అడుగుతోంది కూతురు. ఆ అమ్మాయి బాబ్ చేసుకుని, బ్లూ జీన్స్ మీద, లూజ్ బనీను వేసుకునివుంది. 'హిప్' జేబులోంచి సిగరెట్ తీసి అంటించి- ఘాటుగా పొగ పీల్చి వదుల్తోంది. బామ్మగారు గుండుమీద కొంగు సవరించుకుంటూ కోపమూ, అసహ్యమూ మిళితమైన చూపుతో ఆ పిల్లవంక చూస్తున్నది. సిగరెట్ పొగ పీల్చి ఆ అమ్మాయి అర్థ నిమీలిత నేత్రాలతో బామ్మగారి వంక కుతూహలంగా చూస్తూవుంది. ఆ చుపుకోని మత్తుని కాస్త వెనక్కి నెట్టి "డాడ్ ఆ హైర్ స్టయిల్ నాకు బాగుంటుందికదూ రేపు పెళ్ళి క్లీన్ షేవ్......."

ఆ అమ్మాయి తండ్రి తేలుకుట్టినట్లు కేక వెయ్యబోయి తనని తాను సర్దుకుని 'హిప్' జేబులోంచి చిన్న సీసా తీసి, గొంతులో పోసుకుని, గడ గడ తాగి. మూతి తుడుచుకుని, "బేబ్ ...అది స్టయిల్ కాదమ్మా-హైర్ స్టయిల్ కానేకాదు." అంటూ సర్ది చెప్పబోయాడు.

"వాట్....?" ఆశ్చర్యంగా అడిగింది ఆ అమ్మాయి.

"ఆవిడ విడో...మన దేశంలో పూర్వ కాలంలో 'విడోస్' యిలావుండేవారు."

"అయితే ?"

"నువ్వు మిస్‌వమ్మా నీ కింకా పెళ్ళి కాలేదు."

"నాన్‌సెన్స్. డాడీ ఆ హైర్ స్టయిల్ చాలా బాగుంది. క్లీన్‌గా నీట్‌గా వుంది" కలలు కంటున్నట్లుగా మత్తుగా తూగుతూ చెపుతోంది ఆ అమ్మాయి.

బామ్మగారు కాఫీ—ఫలహారాలు తీసుకొచ్చి టేబుల్‌మీద పెట్టారు. ఫలహారంచేసి అలవాటు ప్రకారం ప్లేటుని టఫీమని మూలకి విసిరి పారేశాడు పెళ్ళికొడుకు. ఆ ప్లేటు వెళ్ళి గోడకి తగిలి, వెయ్యి ముక్కలయి పోయింది గల్లుమని శబ్దంచేస్తూ.

"డాడీ వండర్‌ఫుల్ ఆ సౌండ్ చూడండి మ్యూజికల్ నోట్ ఎంత స్వీటుగావుందో—"

'ఈగా' గారు కొడుకువంక కోపంగా చూసింది. వెంకాయమ్మగారు ఏడుపు పర్యంతం అయ్యారు. ఆ గాజు ప్లేటుని వాళ్ళు అతి జాగ్రత్తగా, అపురూపంగా చూస్తూ వస్తున్నారు. పురావస్తు శాఖలోకూడా చోటు కని సామాన్లు అవి. భారతదేశానికి స్వాతంత్ర్యం రాక మునుపు వెంకాయమ్మగారి తండ్రి కొన్న కప్పులూ ప్లేట్లూనూ అవి. అయితే పెళ్ళికొడుకు వారికి యీ గాజు సామాను కొత్త. వాళ్ళింట్లో రోజూ టిఫిన్ తినేసి, పేపరుప్లేట్లు గురిచూసి వేస్టుపేపర్ బాస్కెట్‌లోకి విసిరిపారేస్తూంటాడు. అల్లాగే చేశాడు యిక్కడా ను. బిక్కగా మొహం పెట్టిన పెళ్ళికొడుకుని చూసి— "ఫరవాలేదులే డార్లింగ్" అంటూ, పెళ్ళికూతురు అమాంతం ముద్దు పెట్టేసుకుంది పెదిమలమీద.


వెంకాయమ్మగారు యీ దృశ్యం చూసి కొంచెం ఆగ్రహపడినా, ఆ చిన్న వాళ్ళ మధ్యగల ప్రేమకి ముచ్చటపడిపోయింది. 'జె' మెలికలు తిరిగిపోయాడు ఆనందంతో.

కట్న కానుకల బేరసారాలు ప్రారంభమయాయి. కాలానుగుణంగా అమలులో వున్న పేపరు మనీ ఎన్నిటన్నులు కట్నంగా యివ్వగలిగేదీ తాతగారు చెప్పటం మొదలు పెట్టారు. కొడుకూ కోడలూ ప్లేన్ యాక్సిడెంట్‌లో చచ్చిపోవటంచేత యీ మనుమరాలి బాధ్యత తన మీద పడింది. ఈ ప్రేమలయితే కొత్తగా వచ్చాయిగాని, కట్నాలూ కానుకలూ మా కాలంలోనూ వున్నాయి అంటూ "నాకు అయిదు వేలు కట్నం యిచ్చారు. మా అక్కయ్యకు వెయ్యినూట పదహార్లు ఆడబడుచు లాంఛనాలుగా యిచ్చారు." అన్నాడు తాతగారు మీసాలు దువ్వుకుంటూ.

తెల్లని ఆయన మీసాలు చూస్తున్నకొద్దీ పెళ్ళికొడుకు చెల్లెలికి మహ సరదాగావుంది. మామ్మగారి లాగా తలక్లీన్‌గా షేవ్‌చేయించుకుని, తాతగారిలాగా మీసాలు వుంచుకుంటే తమ సర్కిల్‌లో తాను కొత్త ఫాషన్'సెట్' చేసినట్లవుతుంది. ఎలాగైనా మూతిమీద జుట్టు పెంచుకోవాలి.

తాతగార్ని అడిగింది. "ఎట్లావస్తుందండీ మూతిమీద జుట్టు ?" అని.

ఆయన పరాచికంగా "మీ అన్నకే రాలేదు నీకెక్కడొస్తుంది...ఈ కాలంలో పేడిమూతి మొగవాళ్ళూ-మీసాలఆడవాళ్ళు" అంటూ చెప్పేది మధ్యలో ఆపేశారు మొహమాటంగా,ఆ మాటలు అంటుంటే'ఈగా'మ్మగారి గడ్డంమీద వెంట్రుకలు రెండు మూడు



గాలిలో అల్లల్లాడుతుండటం గమనించి !

"మా తమ్ముడికి కట్నం పుచ్చుకున్నారు గాని, నన్ను రెండువేలకి కొనుక్కున్నారు. నా పెళ్ళి దొంగతనంగా జరిగింది" అంది వెంకాయమ్మగారు.

"ఏం ! మీ పేరెంట్స్ వొప్పుకోలేదా?" అడిగాడు 'ఈగా' గారి భర్త, నర్సారావు పేట కుర్చీమీంచి బలవంతాన దృష్టి మళ్లించి.

"ఉహు, మా కాలంలో పదేళ్లు నిండకుండా పెళ్ళి చేసేవారు. శారదా బిల్లు భయం చేత దొంగ పెళ్ళిళ్ళు చేసేవారు," అంది బామ్మగారు నేలమీద కూచుని రెండు కాళ్ళు జాచి.

"రెండు టన్నుల పేపరుమనీ యిస్తాము. అమ్మాయికి సారెగా ఫ్రిజ్ – రిమోట్ కంట్రోల్ టి. వి. మైక్రోవోవెన్, రెండు కార్లూ..."

"ఆగండి ఇవ్వేం పెద్ద గొప్ప కాదు. మా యింటో కార్లకే చోటులేక వస్తుంటే మాకెందుకండీ యింకా కార్లు? మా యింట్లో మనిషికో టి.వి. వోవెన్ వొచ్చేశాయి. ఈ డొక్కు సామాను మేమేం చేసుకుంటాం ఉహు అక్కర్లేదు." అంది 'ఈగా'గారు ఈసడింపుగా. "అసలు మా వాడికి హెలికాప్టర్ యిస్తామన్నారు మా బ్లాక్ లో యిరవయ్యో అంతస్తులో వున్న ఆ 'సింహా'గారు అప్పటికే చివరి అంతస్తు టెర్రిస్ లో తన హెలికాప్టర్ పెట్టేసుకు, స్థలం ఆక్రమించేసుకున్నాడు. మీరు యిచ్చినా హెలికాప్టర్ పెట్టుకునే స్థలం లేదు మాకు."

"మరి ఏం యిమ్మన్నారు మా పిల్లకి? ఆ సామానుకు బదులు మరో టన్ను రూపాయి కట్టలు..."

"నొద్దు బాబోయ్...చెదలు..."

"చెదలా ? ఈ రోజుల్లో కూడానా ? మందు వెయ్యడంలేదా ?" అడిగింది బామ్మగారు.

"వేస్తున్నామండీ. సంచినిండా రూపాయి కట్టలు కొరికేసి కెడితే ఒక్క ప్లాస్టిక్ డబ్బా మందొస్తున్నది, వద్దండి దానికి బదులు..."

"ఫ్రంకా వాలో అడగండి మీరు అడిగె ముచ్చటా– మేము తీర్చే ముచ్చటా–యిదే కదా–" అన్నారు తాతగారు.

ఈ పెద్దలు ఏం భాష మాట్లాడుతున్నారో అర్థంకాక చిన్నవాళ్ళు ముఖాలు చూసుకుంటున్నారు. పెళ్ళికొడుక్కి ఆ యింటో ప్రతీది వింతగా మ్యూజియమ్‌లోని వస్తువులా కనిపిస్తూంది. అట్టపెట్టెల్లో వుండాల్సిన పాలు, ఆవు అనబడే యీ జంతువు పొట్టలోకి ఎలా వచ్చాయి ? పాలు నిజంగా ఆవులోంచే వస్తున్నాయా ? ఆ ముసలాడి వేళ్ళలోంచి...ఇలా సందేహాల్తో వుక్కిరి బిక్కిరి అయిపోతున్నాడు పెళ్ళికొడుకు.

ఇంట్లో అటూ ఇటూ తిరుగుతూ అన్ని వస్తువులూ వేళ్ళతో పట్టుకు చూస్తున్నాడు. పెళ్ళి మాటలు మాట్లాడుతున్న బామ్మగారు, పెళ్ళికొడుకు వంక అనుమానంగా చూస్తూ వుంది. కొన్ని క్షణాల క్రితం బంగారంలాటి గాజుప్లేటు విసిరి కొట్టేశాడు మళ్ళీ ఏ పాడు పని చేస్తాడోనని గజ గజలాడి పోతోంది.

పెళ్ళికొడుకు కెవ్వున అరిచాడు. అది సంతోషమో–భయమో, ఆశ్చర్యమో ఎవరికీ బోధపడలేదు.

"సన్" అంటూ లేచాడు పెళ్ళికొడుకు తండ్రి.

"డాడ్...నాకు ఆ చెట్టు కట్నంగా కావాలి. ఆ చెట్టు యిచ్చేస్తే పెళ్లి చేసుకుంటాను. లేకపోతే మనికీ ఎలయన్స్ వద్దు" అనేశాడు దృఢంగా.

ఎవరికీ ఏంచెయ్యాలో పాలుపోవటంలేదు. ఆకూర్చున్న వారిలో ఒక్క బామ్మగారికి తప్ప ! రామాయణం ఎవరికీ జ్ఞాపకంలేదు. హనుమంతుడు సంజీవి పర్వతం ఎత్తుకెళ్లినట్లు యీ పెళ్ళికొడుకు మామిడి చెట్టుని పట్టుకెడుతాడా ? ఎట్లా పట్టుకెడతాడో చూద్దాం. అన్నట్లు, సెంచరీ చేసిన ఆవిడ కళ్ళు అల్లరిగా తళుక్కుమన్నాయి. అల్లాగే నాయనా– నువ్వు కెళ్ళి మీ యింట్లో పెట్టుకో" అన్నారు.

ఉషారుగా ఒక్క డిస్కో పల్టీ కొట్టి, విజిల్‌వేసి, చెట్టుదగ్గరకు పరుగెత్తి దానివంక చూస్తున్నాడు శివధనుస్సుని ఎక్కుపెట్టే అల నాటి శ్రీరామచంద్రుడిలాగా.

ఇటు–అటూ చూశాడు. లిఫ్ట్‌లో పైకివెళ్ళటం, ఎస్కలేటర్సులో ఎత్తులకు వెళ్ళటం తెలుసుగాని, చెట్లు ఎక్కడంతో పరిచయం లేని పెళ్ళికొడుకు, కొమ్మలని అందుకోటానికి పైకి గెంతాడు. ఉహు లాభంలేక పోయింది. కనీసం ఆకులనైనా చేతికి చిక్కించుకోవాలని– ప్రయత్నించి విఫలమైన ఆ పిల్లవాడి అవస్థ చూస్తే బామ్మగారికి నవ్వొచ్చింది. లావుగా, బరువుగావున్న యినుప గునపం ఆవిడ ఒక చేత్తో పట్టుకొస్తుంటే, అది ప్లాస్టిక్ రాడ్ ఏమోనని, అందకోబోయి, దాని బరువుకి దభాలున చతికిల పడిపోయాడు మట్టినేలమీద !

బామ్మగారు పెళ్లికొడుకుని చూసి జాలి పడి, "నాయనా నీకు నచ్చేది నువ్వు యింత వరకూ చూడనిదే కట్నంగా యిస్తాం. యీ చెట్టుని నువ్వు భరించలేవు–" అంటూ అనునయంగా చెప్పి లోపలికి తీసుకెళ్లింది.

ఆ హాలులో అస్తారు పదంగా, అతి జాగ్రత్తగా దాచుకొన్న కోడిగుడ్డు దీపంతీసి చిమ్నీని పయిట కొంగుతో తుడుస్తుంటే, పెళ్ళికొడుకు చుట్టూ పరిసరాలు మర్చిపోయి బామ్మగారి పక్కన కూలబడ్డాడు. ఆవిడ చిమ్నీని చక్కగా ముగ్గుతో తుడిచింది. లోపల వొత్తిని కిందకి పైకి, బర్నరు చెడిపోకుండా ఎలా తిప్పాలో చూపించింది. కిందనున్న ఇత్తడి బుడ్డిలో కిరసనాయిలు పోసింది. ఆ కిరసనాయిలు వాసన పెళ్ళికొడుక్కి, కొత్తగా సువాసన భరితంగా అనిపించింది. బామ్మగారు దీపం వెలిగించారు. ఏలా వెలిగించాలో, అదిగూడా అగ్గిపుల్లగీసి ఎలా వెలిగించాలో నేర్పారు. పెళ్ళికొడుకు చేతికి ఆ కోడిగుడ్డు బెడ్‌లైట్ అస్తారుపదంగా అప్పజెప్పి, ప్రతి సాయంత్రం తన పేరు చెప్పుకుని ఆ దీపం వెలిగించుకోమని ఆశీర్వదించారు. "ఆ దీపం చెడిపోకుండా కాపాడవలసిన బాధ్యత నీమీద ఉంది నాయనా" అంటూ అంపకాలు పెట్టారు అమ్మాయిని అప్పజెబుతూ.

ఆ కోడిగుడ్డు దీపం తన ముందుతరాల కోసం అతిజాగ్రత్తగా కాపాడుతువున్నాడు నలుగురు పిల్లల తండ్రి అయిన 'జె' ●